ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 16.10.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. నిరసనల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని, ఎన్నికల్లో ఓటమికి ప్రతీకారంగా హింస, అరాచకాలను ప్రోత్సహిస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు.

2. భారత్-అమెరికా దేశాల మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం త్వరలోనే ఒక కొలిక్కి వస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

3. పెట్రోల్, డీజిల్, విమాన ఇంధనం ఎగుమతులపై విధించే సుంకాలను సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.

4. ఈరోజు ప్రపంచ ఆహార దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

RAJNATH PC LKO

నిరసనల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని, ఎన్నికల్లో ఓటమికి ప్రతీకారంగా హింస, అరాచకాలను ప్రోత్సహిస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. లక్నోలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ... కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. ప్రభుత్వాలను కూలదోస్తామని, పాలనా వ్యవస్థను మారుస్తామని కాంగ్రెస్, దాని అనుబంధ సంస్థలు బహిరంగంగా చెబుతున్నాయని, ఇందుకు వారు బంగ్లాదేశ్ పరిణామాల నుంచి స్ఫూర్తి పొందుతున్నారని

ఆరోపించారు. వీరి పోరాటం ఎస్ఐఆర్ లేదా సీఈసీ రాజీనామా వంటి సమస్యలపై కాదని, దీని వెనుక పెద్ద కుట్ర ఉందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. వారి చర్యలపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

బైట్ ... RAJNATH-ON-OPPOSITION

మరోవైపు, దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని, ముఖ్యంగా రక్షణ రంగ ఉత్పత్తిలో అద్భుత ప్రగతి సాధించి... నేడు భారత్ రక్షణ పరికరాలను ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిందని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు.

NSD

FM-INDIA-US-DEAL

భారత్-అమెరికా దేశాల మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం త్వరలోనే ఒక కొలిక్కి వస్తుందని, ఇది ప్రపంచ వాణిజ్య ప్రయోజనాలతో పాటు ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను మరింత బలపరుస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆశాభావం వ్యక్తం చేశారు. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జరుగుతున్న IMF - ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశాల నేపథ్యంలో అట్లాంటిక్ కౌన్సిల్‌తో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయని, వాణిజ్య ఒప్పందానికి సంబంధించి మొదటి దశ తుదిరూపు సంతరించుకుని ప్రస్తుతం లీగల్ డ్రాఫ్టింగ్ దశలో ఉందని మంత్రి చెప్పారు. ద్వైపాక్షిక వాణిజ్యానికి, గ్లోబల్ ట్రేడింగ్ వాతావరణానికి అనుకూలంగా ఇరు దేశాలు త్వరలోనే ఈ ఒప్పందాన్ని ఖరారు చేసే దిశగా కృషి చేయాలని నిర్మలా సీతారామన్ పిలుపునిచ్చారు.

NSD

KARNATAKA GOVERNOR OATH

కర్ణాటక నూతన గవర్నర్‌గా డాక్టర్ సుధా యాదవ్ నేడు బాధ్యతలు స్వీకరించారు. బెంగళూరులోని లోక్ భవన్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విభు బఖ్రూ ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో

ఇప్పటి వరకు పని చేసిన గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్, ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, పలువురు మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

కాగా, 1999 కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన BSF డిప్యూటీ కమాండెంట్ సుఖ్‌బీర్ సింగ్ యాదవ్ సతీమణే డాక్టర్ సుధా యాదవ్. హర్యానాకు చెందిన మాజీ ఎంపి అయిన సుధా యాదవ్... 1999 నుంచి 2002 వరకు ఆ పదవిలో కొనసాగిన వి.ఎస్. రమాదేవి తర్వాత కర్ణాటకకు గవర్నర్‌గా వ్యవహరిస్తున్న రెండో మహిళగా గుర్తింపు పొందారు.

NSD

E GOVERNANCE - NATIONAL CONFERENCE

ఈ-గవర్నెన్స్ సంస్కరణలపై రెండ్రోజుల జాతీయ సదస్సు నేటి నుంచి హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ప్రారంభమవుతుది. దేశ వ్యాప్తంగా ఉన్న సీనియర్ ప్రభుత్వ అధికారులు, నిపుణులు ఈ సదస్సులో పాల్గొని... డిజిటల్ పరివర్తన, ఆవిష్కరణలు, సమర్థవంతమైన పాలనా పద్ధతుల అమలుపై విస్తృతంగా చర్చిస్తారు. పారదర్శకమైన, వేగవంతమైన, సాంకేతికతతో కూడిన పాలనను అందించే దిశగా పరస్పర సహకార ప్రయత్నాలను బలోపేతం చేయడానికి ఈ సదస్సు ఎంతగానో దోహదపడుతుందని సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతేకాకుండా, వివిధ రాష్ట్రాలు, జిల్లాలు, ప్రభుత్వ సంస్థలు సాధించిన విజయాలను, తమ అనుభవాలను పరస్పరం పంచుకోవడానికి, ఉత్తమ విధానాలను ఇతర ప్రాంతాలలో అమలు చేయడానికి ఈ వేదిక అవకాశం కల్పిస్తుందని తెలిపింది.

NSD

GOVT- ATF

పెట్రోల్, డీజిల్, విమాన ఇంధనం (ATF) ఎగుమతులపై విధించే సుంకాలను తదుపరి పక్షం రోజుల నిమిత్తం సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ నిన్న విడుదల చేసిన ఈ నోటిఫికేషన్ ప్రకారం, నేటి నుంచి కొత్త రేట్లు అమల్లోకి రానున్నాయి. సవరించిన రేట్ల ప్రకారం లీటరు పెట్రోల్ ఎగుమతిపై సుంకం 2.5 రూపాయలుగా ఉండగా, లీటరు డీజిల్ ఎగుమతిపై సుంకం 8.5 రూపాయలుగా నిర్ణయించారు. ఇక ATF ఎగుమతులపై సుంకం గతంలో మాదిరిగానే లీటరుకు 10.5 రూపాయలుగా కొనసాగనుంది. అయితే, దేశీయ

వినియోగం కోసం సరఫరా చేసే పెట్రోల్, డీజిళ్లపై విధించే ప్రస్తుత ఎక్సైజ్ సుంకం రేట్లలో ఎలాంటి మార్పు లేదని నోటిఫికేషన్ స్పష్టం చేసింది.

NSD

PM- CANADA VISIT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ డిసెంబర్ 11, 12 తేదీలలో కెనడాలో పర్యటిస్తారు. కెనడాలోని ఒట్టావాలో ఉన్న భారత హైకమ్యూనిక్స్ - సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ టెలిఫోన్ ద్వారా ప్రత్యేకంగా సంభాషించారు. వాణిజ్యం, ఇంధనం, సాంకేతికత, భద్రత, ప్రజల మధ్య సంబంధాలు వంటి కీలక రంగాలలో స్పష్టమైన ఫలితాలు సాధించేలా కలిసి పనిచేయాలని ఇద్దరు నేతలు అంగీకారానికి వచ్చారు. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీ కెనడా పర్యటన ఖరారైంది.

NSD

CHOUHAN- FOOD DAY

ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దేశ ప్రజలకు కీలక సందేశం అందించారు. 'ఆహారమే ప్రాణం.. అది సర్వోన్నత దైవంతో సమానం' అని ఆయన అభివర్ణించారు. భారతీయ సంస్కృతిలో ఆహారానికి దైవ సమానమైన స్థానం ఉందని, ప్రతి గింజ ఎంతో విలువైందని, ప్రాణాధారమని సోషల్ మీడియా వేదికగా గుర్తు చేశారు. అవసరమైనంత మాత్రమే వండుకోవాలని, ఎంతైతే తినగలమో అంతే ప్లేట్‌లో వడ్డించుకోవాలని ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ఆహారాన్ని ఆదా చేద్దాం.. ప్రాణాలను కాపాడుకుందాం అని పిలుపునిచ్చిన ఆయన... మన చుట్టుపక్కల ఎవరూ ఆకలితో అలమటించకుండా చూసేందుకు అందరం సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ 1945లో ఏర్పాటైన జ్ఞాపకార్థం ప్రతి ఏటా అక్టోబర్ 16న ప్రపంచ ఆహార దినోత్సవాన్ని నిర్వహిస్తుండగా... ఈ ఏడాది 'ఈనాటి ఆవిష్కరణలు.. రేపటి పోషకాహారం' అనే ఇతివృత్తంతో ఈ వేడుకలను జరుపుకుంటున్నారు.

NSD

PCI- GUIDELINES

దేశంలో నిరసనలను కవర్ చేసే జర్నలిస్టుల భద్రత , బాధ్యతాయుతమైన రిపోర్టింగ్ కోసం ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. కవరేజ్ సమయంలో జర్నలిస్టులు సంస్థ లేదా పీఐబీ జారీ చేసిన ఐడీ కార్డులను స్పష్టంగా ధరించాలని సూచించింది. ఉద్రిక్తతల సమయంలో ఘర్షణ ప్రాంతాల నుంచి సురక్షిత దూరంలో ఉంటూ , పూర్తి తటస్థతతో వ్యవహరించాలని స్పష్టం చేసింది. నిజానిజాలను నిర్ధారించుకుని రిపోర్ట్ చేయాలని, ఆరోపణలను నిజమైన వార్తల నుంచి వేరు చేసి చూడాలని కోరింది. భద్రతకు భంగం వాటిల్లేలా పోలీసులు మోహరించిన ప్రాంతాలు లేదా ఎస్కేప్ రూట్లను లైవ్ బ్రాడ్‌కాస్ట్ చేయవద్దని హెచ్చరించింది.

NSD

VP- VEERAPANDIYA KATTABOMMAN

మహావీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు వీరపాండ్య కట్టబొమ్మన్ వర్ధంతి సందర్భంగా ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి తలవంచకుండా, భయమనేదే లేకుండా ఎదిరించి నిలబడిన వీరపాండ్య కట్టబొమ్మన్ శౌర్యపరాక్రమాలు, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటంలో ఆయన చూపిన తిరుగులేని సంకల్పం... భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో చెరగని ముద్ర వేసాయంటూ సోషల్ మీడియా వేదికగా కొనియాడారు. బానిసత్వాన్ని ఎదిరించి, హక్కుల పరిరక్షణ కోసం దేశభక్తితో, నిబ్బరమైన సంకల్పంతో పోరాడిన ఆయన జీవితం తరాలు మారుతున్నా ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచి ఉంటుందని పేర్కొన్నారు.

NSD

INDIA-SOUTH KOREA MEET

భారత తీరరక్షక దళం, దక్షిణ కొరియా కోస్ట్ గార్డ్ మధ్య 14వ అత్యున్నత స్థాయి సమావేశం నిన్న దక్షిణ కొరియాలో జరిగింది. ఇరు దేశాల సముద్ర భద్రతా సంస్థల మధ్య వ్యూహాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేయడం, ద్వైపాక్షిక సముద్ర సహకారాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ భేటీ నిర్వహించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. సముద్రంలో గాలింపు, రక్షణ చర్యలు, సముద్ర కాలుష్య నివారణ, సముద్ర చట్టాల అమలు, నైపుణ్యాభివృద్ధి,

కార్యాచరణ సమన్వయం వంటి కీలక రంగాలలో సహకారాన్ని మరింత విస్తృతం చేసే ప్రణాళికలపై ఇరువర్గాలు చర్చించాయి. ఇప్పటికే కుదిరిన అవగాహన ఒప్పందానికి కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తూ... వృత్తిపరమైన మార్పిడి వేదికలు, సంయుక్త శిక్షణ విన్యాసాలు, ద్వైపాక్షిక నౌకల సందర్శనలు, రియల్ టైమ్ సమాచార పంపిణీని మరింత బలోపేతం చేయాలని ఇరు దేశాల తీరరక్షక దళాలు అంగీకారానికి వచ్చాయి.

NSD

CRICKET-INDIA VS ZIMBABWE

మహిళల క్రికెట్‌లో భాగంగా రాయ్‌పూర్‌లోని షాహీద్ వీర్ నారాయణ్ సింగ్ క్రికెట్ స్టేడియం వేదికగా భారత్, జింబాబ్వే జట్ల మధ్య ఈరోజు తొలి టీ20 మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది. వరుసగా ఐదు విజయాలతో భారత జట్టు, అదే ఊపును కొనసాగించాలని చూస్తుండగా... గత ఐదు మ్యాచ్‌లలో ఓడిన జింబాబ్వే జట్టు ఈసారైనా పుంజుకుని టోర్నీలో సానుకూల ఆరంభం చేయాలని పట్టుదలగా ఉంది. ఈ సిరీస్‌లో భాగంగా రెండో టీ20 ఈనెల 18న, మూడో టీ20 20న జరగనున్నాయి.

NSD

BISHAL::JATIN DP-I 16.10.2026

RAJNATH PC LKO

Defence Minister Rajnath Singh today raised questions about the intention of Congress party regarding the recent protests and said that the party is misguiding people by giving wrong information and wants to take revenge for their defeat in elections by resorting to violence and anarchy.

Addressing media in Lucknow, Mr Singh attacked sharply on Congress party and it's leader Rahul Gandhi by saying that they should not use the title of Gandhi as the Father of the Nation suspended his movement after the Chauri Chaura violence and the Congress party and their associate organisations are openly saying that they want to topple the government and want regime change, for which they are taking inspiration from Bangladesh.

It clearly shows that their fight is not for issues like SIR and resignation of CEC. He said that the remarks of Supreme Court regarding their actions is an indication towards this. He further added that Rahul

Gandhi should not do the politics of disruption because country's future is everybody's responsibility. He also mentioned the roles of former CECs MS Gill and Navin Chawla and said that their actions were in question when they were heading the election commission. Rajnath Singh said that there were some unforgivable crimes done during the Congress regime in this country.The first was emergency, the second was 84 rites, the third was supporting the government which ordered to open fire on Rambhakts. He also mentioned the growth done by country in recent times and said that nation is progressing well in the field of Defence Production and now India is Exporters of Defence equipments.

<><><>SUSHIL CHANDRA TIWARI /LUCKNOW /MAIL/1112 HRS

BISHAL::CR DP-II
16.10.2026
FM-INDIA-US-DEAL

Finance Minister Nirmala Sitharaman has expressed hope that the India-US trade agreement will be concluded at the earliest, saying it would serve the interests of global trade and strengthen economic ties between the two countries. She was speaking during an interaction with the Atlantic Council on the sidelines of the IMF-World Bank annual meetings in Bangkok, Thailand. Ms Sitharaman said negotiations were underway and noted that Commerce and Industry Minister Piyush Goyal had stated that the first phase of the trade pact had been finalised and was undergoing legal drafting. The Finance Minister said both countries should work towards an early conclusion of the agreement in the interest of bilateral trade and the global trading environment. Her remarks come as the two sides continue efforts to advance the trade pact.

<><><>PUNEET/PTI/1052 HRS

BISHAL DP-I 16.10.2026
GOVT- ATF

The Government has notified the revised export levies on the exports of petrol, diesel and aviation turbine fuel (ATF) for the next fortnight. According to a notification issued by the Finance Ministry yesterday, the rate of duty will be 2.5 rupees per litre on exports of petrol and 8.5 rupees per litre on exports of diesel. Meanwhile, the rate of duty on exports of ATF continues to remain at 10.5 rupees per litre. The notification added that

there is no change in the existing excise duty rates on petrol and diesel cleared for domestic consumption. This notification comes into force with effect from today. The rates are prescribed based on the average international prices of crude oil, petrol, diesel and ATF prevailing during the period since the last review. Before this, the last revision to export duties had come into effect on the first day of this month.

ARZOO/ANAND/ 1011 HRS

SJ::SUMIT DP-I 16.10.2026

INDIA-SOUTH KOREA MEET

The 14th High Level Meeting between the Indian Coast Guard and the Korea Coast Guard was held in South Korea yesterday. The Ministry of Defence said that the meeting focused on strengthening bilateral maritime cooperation and further enhancing strategic engagement between the two maritime security agencies. During the meeting, both sides reviewed existing operational frameworks and discussed roadmap strategies to further enhance cooperation in key areas, including Maritime Search and Rescue, Marine Pollution Response, Maritime Law Enforcement, capacity building and operational coordination. Both Coast Guards agreed to further strengthen professional exchanges, joint training exercises, bilateral ship visits and real-time information sharing reaffirming their commitment to the existing Memorandum of Understanding.

The Ministry said that the meeting reaffirmed the shared commitment of the Indian Coast Guard and the Korea Coast Guard to deepen operational synergy and contribute towards maintaining a safe, secure and environmentally sustainable maritime ecosystem in the region. The Indian Coast Guard delegation is on a four-day official visit to South Korea till tomorrow. The Indian side was led by Inspector General T. Sashi Kumar, while the Korea Coast Guard delegation was led by Senior Superintendent General Im Myeong Gil.

<><>CB/RISHU/SUPARNA/0835

SJ MP-I 16-10-2026

CHOUHAN- FOOD DAY

On the World Food Day, Minister of Agriculture and Farmers Welfare Shivraj Singh Chouhan today said that food is life and it is akin to supreme divine. In a social media post, Mr Chouhan said that in Indian culture, food holds the status of divinity and emphasized that every grain of food is not only invaluable but also life-sustaining. He also urged people to cook only as much as is needed, and take only as much as you can eat. The Minister

further encouraged people to save food, save lives and called for a collective resolve to ensure that no one in our vicinity goes hungry. World Food Day is observed annually on 16th of October to commemorate the founding of the Food and Agriculture Organization (FAO) of the United Nations in 1945. This year's theme of World Food Day is **Innovate today. Nourish tomorrow.**

<><>ARZOO/0815HRS

SJ MP-I 16-10-2026

PM- CANADA VISIT

Prime Minister Narendra Modi will visit Canada on the 11th and 12th of December this year. Indian High Commission in Ottawa, Canada informed this in a social media post. Recently Prime Minister Modi and Canadian Prime Minister Mark Carney held a telephonic conversation. During the conversation, both the leaders agreed to build on the positive momentum in ties and work towards concrete outcomes across key areas of the Strategic Partnership. These areas include trade, energy, technology, security and people-to-people ties.

<><>ARZOO/SUPARNA/0806HRS

SJ MP-I 16-10-2026

VP- VEERAPANDIYA KATTABOMMAN

Vice President C P Radhakrishnan today paid floral tributes to the freedom fighter, Veerapandiya Kattabomman on his death anniversary. In a social media post, Mr Radhakrishnan said that the valor and sacrifice of Veerapandiya Kattabomman, who refused to bow to British imperialism and stood in fearless opposition, along with the unwavering resolve he held in safeguarding sovereignty, have left an indelible mark in the history of India's freedom struggle. He added that the life of Veerapandiya Kattabomman, who rejected the yoke of slavery and fought with patriotic fervor and steadfast determination to protect rights, will forever endure in the hearts of the people, even as generations pass.

<><>ARZOO/0745HRS

BISHAL DP-I 15.10.2026

PCI- GUIDELINES

The Press Council of India (PCI) has issued guidelines for journalists covering protests and demonstrations. The guidelines have been issued in view of the prevailing scenario and the need to facilitate the orderly and effective coverage of protests and demonstrations. The Press Council said that the guidelines seek to facilitate the effective discharge of journalistic duties while promoting the safety of media personnel, responsible reporting and better coordination among journalists, media organisations and law enforcement authorities. Under the guidelines, journalists have been advised to carry identity cards issued by their media organisations or Press Information Bureau (PIB) and Directorate of Information and Publicity accreditation, as applicable, and keep them visibly displayed while covering demonstrations.

The Press has been advised to maintain a reasonable and safe distance from confrontations, particularly when tensions escalate or police action is anticipated. The council has advised the journalists to maintain neutrality and professionalism and not to participate in demonstration or interfere with protesters, counter-protesters, or police. It also urged journalists to be alert to changes in crowd behaviour and identify escape routes in advance. The guidelines stated that journalists should report events accurately, objectively, and impartially.

Journalists have been advised to distinguish verified facts from allegations, opinions, and unconfirmed claims and follow the applicable norms of journalistic conduct on accuracy and fairness. The Council further suggested to verify information through multiple sources wherever possible. The Council has also asked the journalists not to broadcast or publish real-time police positions, tactical movements, or escape routes as doing so can compromise safety or operational security. The guidelines said that freelancers should ensure that a trusted editor or contact knows their location, assignment plan, and expected return time.
SHIVANG/ANAND/ 1132 HRS

BISHAL::JATIN DP-I 16.10.2026
KARNATAKA GOVERNOR OATH

Dr. Sudha Yadav today assumed office as the Governor of Karnataka at a swearing-in ceremony held at Lok Bhavan in Bengaluru. Chief Justice of Karnataka High Court Justice Vibhu Bakhru administered the oath of office to her. Outgoing Governor Thaawarchand Gehlot was present at the

ceremony, along with Chief Minister D. K. Shivakumar, ministers and other dignitaries. Dr Yadav is the wife of Sukhbir Singh Yadav, a Deputy Commandant in the Border Security Force (BSF), who was martyred during the 1999 Kargil War. A former Parliamentarian from Haryana, Dr Sudha Yadav is the second woman to serve as Governor of Karnataka, after V S Ramadevi, who held the office from 1999 to 2002.

<><><>PONNUMON/BENGALURU/MAIL/1127 HRS